# ప్రేమలతా—కుసుమము

సి. వి. శంకరరావు.

శ్యామలరావు బి. ఎ. లో నా క్లాసుమేటు. అదీకాక మేమిద్దరము హాస్టల్లో ఒకేరూములో ఉండేవాళ్లం. మేము చదువుతూ ఉండగా మా డివిజనులో వైజాగ్ కాలేజీనుంచి వచ్చి మణిఅను ఓగరల్ జాయినుఅయింది. ఆమెయొక్క ఆపదునారువత్సరముల ప్రాయము. చుక్కలరేనిధిక్కరించుచక్కదనం, తుమ్మెదరెక్కలవంటి ఆమెనెరికురులు, ఆమెఅంగసౌష్టము, ఆసన్నని పాలపిట్టరంగు చీరలోంచి మిసమిసలాడుతూ పొడుచుకొచ్చే ఆయవ్వనం, చూస్తే పరమయోగీంద్రునికైనా మనస్సు చలించునను టతిశయోక్తిగాదు. అటువంటప్పుడు సాధారణంగ రోజూ ఇరవైగంటలు సూటుమీద ఉండే మనశ్యామలరావు సంగతి వేరేచెప్పాలా. క్లాసులో చెప్పే పాఠాలు తెలియడంలేదు కాని కొద్దిరోజులకు మణివద్దనుండి తనచూపులకు రిప్లై వచ్చింది. ఇంకమావాడుసంతోషము పట్టలేకపోయాడు. కాని ఏమిలాభం. మాట్లాడానికిమాత్రం వాడికి ఏలుపడేదికాదు. ఈవిధంగా చూపులతోనే గడిచాయి మొదటిరెండు టెరములు. డిశంబరు శెలవులకు ఇంటికిరమ్మనమని ఫ్రెండ్సుపిలిచారు. కాని రానన్నాడు శ్యామలరావు. వాడిసంగతి తెలిసిఉండడంచేత నేను అట్టేవాడిని ప్రెస్‌చేయలేదు.

శెలవులయాయి. తర్డుటెరము బిగిను అయినప్పటికి జూనియర్ క్లాసే అవడంచేత ప్రొద్దున్న పూట బ్యాటుమెంటన్‌తోను, సాయంకాలము టెన్నిసుతోను, రాత్రిఫొటోగ్రాఫీతోను కాలం గడుపుతున్నాము. కొత్తపుస్తకాల కవ్వడేశ్రమివ్వడం యిష్టంలేనట్టుగ. శ్యామలరావు ఈటెరములో మొదలుపెట్టాడు హాస్టలు విడిచిపెట్టాలని చెప్పడం. రోజులు గడచినకొద్దీ శ్యామలమణులకు లేఖల మూలంగా రాయభారాలుజరుగుతూన్నట్లు విన్నాను. అయితే ఒక్కసంగతిమాత్రం నేను కళ్ళారచూశాను. ఆరోజు సమధ్యాహ్నం ఒంటిగంటకు జోరుగ వర్షంకురిసి అప్పుడే కొద్దిగ వెలిసింది. స్టూడెంట్సు అందరు గుంపులుగుంపులుగ వెళ్లిపోతున్నారు. నేను పొద్దున్న లాస్టుఅవరు ఫ్రెంచిలీవు తీసుకున్నందున యింటర్వల్లో పడుకుందామనే ఉద్దేశంతో వస్తూన్నాను. కాని హాల్లో శ్యామలమణులు



కనిపించేటప్పటికి చప్పునఆగి విన్నాను.

"ఏమండీ శ్యామలరావుగారూ! మీరూమి తాళంచెం స్పేర్ చేస్తారా!" అంటూ ఓచిరునవ్వు విసిరింది మణి. "I am sorry; యిప్పుడు తీసుకురాలేదే" అన్నాడు శ్యామలరావు.

"నెవ్వర్ మైండు! మీరు రేపు కాలేజీకివచ్చేటప్పుడు మీతాళ్ళంతీసుకోని అలా మాయింటిమీదుగ రండి" అందిమణి.

"ఓ! యస్! తప్పకుండ" అన్నాడు శ్యామలరావు.

"రేపు నైనింటికి రండి-మరచిపోకండే" అంటూ మణిమాయమైంది. వెనకాతల సంతోషం పట్టలేక చేతిరుమాలుకూడా టేబిల్ మీద మరచి సైకిలెక్కాడు శ్యామలరావు. సుర్నాడు మాఅందరికన్న ముందుగా భోజనంచేసి రోజూకన్న యింకో రెండుసార్లు ఎక్కువగా స్నోకోటింగు వేసుకొని, కొంచెం కాస్ట్లీ సూటువేసుకొని మాకన్న ముందుగా బయల్దేరాడు. వాడు రూము దాటగానే వాడిషెల్ఫ్ వెతికాను మిత్రమిస్సింగు. ఆరోజు అసలుమాకు కెమిస్ట్రీలెసను లేదుకదా మిత్రా ఎందుకుపట్టుకెళ్ళాడా అనుకున్నాను. ఒక్కనిమిషంలో రీజనుగెస్స్ చేసాను. సరేఅని నాటిరాత్రి భోజనానంతరము పరీక్షలు దగ్గిరపడడంవల్ల నేను మారావు (శ్యామలరావుని ఇంట్లోపిలిచేవాడుక పేరు) కంబైండు స్టడీ చేదామని మామూలులో టేబిల్కి చేరి ఒకప్రక్క కుర్చీలో చతికిలపడ్డాం. వెంటనే నీమిత్రాతియ్యరాఅన్నాను. చిక్కమొహం వేశాడు రావు. "ఏంరా! అలాచూస్తూన్నావు" అన్నాను. మేమిద్దరం బాల్యస్నేహితులము, చిన్నప్పటినుంచి క్లాసుమేట్సు అవడంచేతను, ఏదో కాస్తదూరపుచుట్టరికం కలిగియుండడంచేతను నన్నుఆట్టే కష్టపెట్టకుండా తనలవ్వు యఫైర్ అంతా చెప్పకొచ్చాడు. అదీకాక యింకెక్కడ చెప్పవద్దని కూడా కోరాడు. "సరే" అన్నాను విధిలేక.

వేసంగి సెలవులయాయి. శ్యామలరావు ఊళ్ళోపెట్టాడు లాడ్జింగు. బంధుత్వముచేత నైతేనేమి స్నేహం చేతనైతేనేమి లేకఅవుసరార్థమైతేనేమి నేనుకూడా వాడిలాడ్జిలో నేదిగాను. సీనియర్ క్లాసవడంచేత చదువు కొంచెంజోరుగానే వుంది. అసలుహాస్టల్లో వున్నప్పుడే సెలవురోజుల్లో మారావు పగలు కనిపించేవాడుకాడు. ఇంకిప్పుడు వేరేచెప్పాలా? పగలేకాదు రాత్రుళ్లుకూడా కనిపించడం మానేశాడు. క్రమముగ లాడ్జికీ, కాలేజీకికూడా చిరపరిచితుడయాడు రావు. ఫస్టుటెగము అయింది. సెలవున్ను నెలరోజులున్నాయి. మాయిద్దరికీ చిన్న చనువుచేత డైరక్టుగ అయితేనేమి ఇండైరక్టుగ అయితేనేమి రావుని చనవమనేవాడిని కాని వాడు నామాటలన్నీ పెడచెవినిపెట్టాడు. ఏలాగైతేనేమి నాకు మాత్రం వైరులెస్ వచ్చింది. శ్యామలరావు మణితో కంబైండుస్టడీ చేస్తూన్నాట్టు. ఎన్నిసార్లు అడిగిన నాకు యీసంగతిమాత్రం వాడుచెప్పలేదు. సెలెక్షన్సు అయాయి. ఫ్లూకువల్ల అయితేనేమి రికమెండేషనువల్ల అయితేనేమి అందరితోపాటు రావునికూడ కంప్లీటుగా సెంటప్ చేసారు.

సెలవులయాయి. పబ్లిక్ పరీక్షలు రెండునెలలున్నాయి. అందరిమాదిరి రోజూఆడే టెన్నిసు బ్యాటుమెంటన్నే కాకుండ లాడ్జిలో వుండడం, హోటల్లో భోజనంకూడా మానేశాడు రావు. వాడిచర్యలు చూచేటప్పటికి నాకు చాలా అసహ్యమనిపించింది. ఎన్నివిధముల చెప్పిన 389 లేదు

'అయ్యో! మన బాల్యస్నేహితుడు చెడిపోతున్నాడే' అనిపించిందినాకు. డిటెక్టివ్‌గా బయలుదేరి వాడిని ఏడిపించి తేనేగాని బాగుపడ దనిపించింది.



నాడు అమావాస్య రాత్రి 9-30 అయింది. నేను, నారాయణ రావు (మణికోసం కంపీటుచేసి శ్యామలరావుచేత ఓడింపబడిన మా క్లాసుమేటు) కలసి మణింటికెళ్ళాం. గేటు క్లోజుచేసి వుంది. 10-30 దాకా ఆవీధిలోనే అటూఇటూ తిరిగాం. తరువాత గోడదూకాం. అట్టేటైము వేస్టులేకుండా మణి స్టడీరూము కిటికీవద్దచేరాం. నేను కొంచెం పొడుగుగా వుండడంచేత రూములోని సంగతులు కనిపెట్టుతున్నాను. అప్పుడే 11 కొట్టింది గడియారం.

"ఇంక పడుకుందాం మణి" అంటూ ప్రక్కనున్న మంచంమీద వాలాడు రావు.

"రోజూ ఇలాపడుకుంటే ఎలాగండీ! పరీక్షలొస్తున్నాయి. అదీకాక అదోమోస్తరుగ ఉండండీ వేళ నామనస్సులో" అందిమణి.

"ఏంచాత" అన్నాడు రావు.

"పాడుపరీక్షలు దగ్గరకొచ్చాయి, పరీక్షలయిపోగానే మీరుమీఊరు వెళ్లిపోతారుగా. నన్నుకూడామీతో......ఓ హో? అన్నట్టు మీపేరెంట్సు వున్నారుగా. పోనీలాస్టు ఇయరులా ఈసమ్మరులో కూడామీరు ఇక్కడ నేవుండకూడదూ. ఏం! చెప్పండీ?" అంటూ మణికూడా రావుపక్కని జేరింది.

"నీకంటె మీముసలమ్మతప్ప ఇంకెవ్వరులేకనక ఇక్కడ మకాం పెట్టావు. నాకెలా వీలవుతుంది" అన్నాడు మనరావు.

"అయితే నామాట ఏమంటారు సమ్మరులో" అంది మణి.

"సరే సమ్మరుసంగతి పబ్లిక్ అయాక చూదాంలే. ఏలాగైతేనేమి ఓఅరగంట వాస్కుకొట్టి నానిద్ర తేలగొట్టావు. సరే! ఓకప్పు టీ తీసుకురా" అన్నాడు శ్యామలరావు.

మాట అనడంతడవుగామణి టీతోహాజరైంది మంచంమీదా. ఇద్దరుకలిసి టీత్రాగుతున్నారు. రావు హస్తములు మణి వక్షస్థలాన్ని నాట్యమాడుతున్నాయి. మధ్యమధ్యరావు మణిమీద ముద్దులవర్షం కురిపిస్తున్నాడు. ఇంతలో 12 కొట్టింది పాడుగడియారం. "రేపటించీ ఎక్స్ట్రాగా మొదలుపెట్టుదాం "అంటూ లైటార్పింది. ఇకంతా చూచేటప్పడికి రావుని చంపుదామన్నంత కోపంవచ్చిందినాకు. కాని ఏమిలాభం. వీలుపడ లేదు—...నేనూ నారాయణరావు కలసి లాడ్జికివచ్చాం

* * *

పరీక్షలయాయి. పరీక్షలయిన వెంటనే స్టూడెంట్సు ముఖములెలాఉంటాయో అలాగేవ్రుంది రావుముఖం కూడా. కాకపోతే ఇంకా కొంచెం

ఎక్కువ కష్టపడినట్లుంది. శెలవులకు మాఊరికి బయలుదేరాం నేనూ మారావు. రైల్లో తూ, చా, తప్పకుండ వాడిస్టోరీఅంతా చెప్పాడు. వాడిమాటల ధోరణిబట్టి చూస్తేచాలా పశ్చాత్తాప పడుతూన్నట్టు గ్రహించానునేను. ఓమోస్తరుగా నేను వాడినిఓదార్చాను. ఇంటికిచేరడం, రావుమంచంఎక్కడం ఇంచుమించుగా ఒక్కసారే జరిగాయి. అలాజబ్బుతోవున్న రావుని చూచేటప్పటికి-చెప్పితే నమ్మరుగాని-నిజంగా ఏడుపువచ్చిందినాకు. కాని ఏంలాభం. ఎవరు చేసుకున్నది వాళ్ళు అనుభవింపక తప్పదుకదా. మొదలు రిజల్ట్సురావడానికి రెండునెలలుపైనుంది. అటువంటిది నెలలు వారాలూ, వారాలూ రోజులు, అయ్యాయి. ఆఖరికి రిజల్ట్సు వచ్చాయి. యూనివర్సిటీ వారిక్ష్టంలేకో, పేపరులోకాలీలేకో ముత్తంమీదరావు నెంబరుపడలేదు. (నాదిమాత్రంఎలాగోరెండుపార్టులు ప్లూకిందిలెండి) సరే ! సెప్టెంబరులో ఇద్దరంకూడా కంప్లీటు అయింది అనిపించాము. అక్కడనుంచీ దర్జాగా మేమిద్దరం టెన్నీసుఆడడం, ఉదయం 8_30 కి మెయిల్ కి వెళ్ళడం మాడెయిలీ ప్రోగ్రాంలో ముఖ్యమైన అయిటంసుగా చేశాం.

ఈవిధంగా రోజులు, వారాలు నెలలుకూడా గడిచాయి. ఓరోజున రావు మామూలుగానే పూటువేశాడు కాని అధికమేమిటంటే ఓకళ్ళజోడు ధరించి " ఓ 'నెరజాణ'ని చేత్తోపట్టుకున్నాడు. మామూలుగ మెయిలుకి వెళ్ళాం. ఎంచాతోకాని మారావుదృష్టి లేడీస్ కంపార్టుమెంటుమీదకి వెళ్లింది. అందులో పాతికేళ్ళవయసు ఒకతె చంటిపిల్లాడితో కూర్చొని ఉంది. ఇంకెవ్వరులేరు. ఇంతలో ఎవరో కొంచెం తెలిసినవాడుకనిపిస్తే వాడితో బాతాకాని కొట్టున్నాను నేనుకాని నాచూపుంతా రావుమీదేఉంది. రావు అటూ ఇటూ పచారుచేస్తు తిరుగుతున్నాడు. చివరికా యువతిలలామము " హల్లో! రావుగారూ " అని పిలిచింది. పిలుపు వినపడడం తడవుగా వెనక్కి తిరగడమేమా కాకుండా "ఓహో మణిగారా " అంటూ కంపార్టుమెంటు దగ్గరికి చేరాడు. వారు తరువాత ఏం మాట్లాడుకొన్నారో నాకు వినపడలేదు. కాని చివరికి రైలుకదులుతుండగా ఒళ్లోఉన్న బాలుడిని చూపుతూ " రావుగారూ ! మన ప్రేమలతాకుసుమ మిదిగోచూచితిరా " అన్నమాట మాత్రం వినిపించింది. శె ల వు.

## ప్రేమపరీక్ష

పాటమళ్ల కృష్ణంరాజు.

' Half yearly examinations లో ప్యాసయ్యారా ? '

' నువ్వు అవనిచ్చావుగనుకనా ?

' నేనేం జేశాను ? '

' నువ్వు రాకపోతే మరెవరు? '

' చెప్పకూడదూ ? '

'..............'

'..............'

'..............'

' పోనీలెండి. నామూలాన్నేగదూ ?

' ఉ.........'

' సరే. మళ్ళీవస్తా' నంటూ తనపుస్తకాలు